క్లుప్తంగా

కాంగ్రెస్‌లోకి వెంకట్‌రావు



వెంకట్‌రావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి కమ్మగూడకు చెందిన ఏవీఆర్ బిల్డర్స్ యజమాని వెంకట్‌రావు సోమవారం మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంగారెడ్డి ఆయనకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య , ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు మంగ్లా నాయక్, నాయకులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాల అందజేత



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న స్రవంతి

ఇబ్రహీంపట్నం: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు, సబ్బులను చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, కమిషనర్ రవీంద్రసాగర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

గ్యారంటీ' పథకాలపై ఇంటింటి ప్రచారం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న మర్రి నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలపై శేరిగూడలో సోమవారం ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోనియా, రాహుల్ గాంధీలు ఇచ్చిన మాటపై నిలబడుతారని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కచ్చితంగా హామీలను అమలు చేస్తారని అన్నారు. కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, రాఘవులు, రజనీకాంత్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, యాదగిరి, రాజు, గౌస్ పాషలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



నిధుల మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలంలోని బాటసింగారంలో జాతీయ రహదారి నుంచి సింగరేణి కాలనీకి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రకటించారు. నిధుల మంజూరు పత్రాన్ని సోమవారం సర్పంచ్ ఎర్రవెల్లి లతాశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, నాయకులు గౌరీశంకర్‌చారి, రాజు, జంగయ్య, శ్రీశైలం వార్డుసభ్యులు ఉమాకాంత్‌చారి, వెంకటేశ్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శివకుమార్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి



కడ్తాల్: జెడ్పీటీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

కడ్తాల్: మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ఆశ వర్కర్లు కోరారు. సోమవారం వారు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఎంపీటీసీశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆశవర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. అలాగే, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, హెల్త్ కార్డులు, ప్రమాదబీమా రూ.5 లక్షలు ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలా కృషి చేయాలని కోరారు.

స్ఫూర్తి ప్రదాతకు నివాళి

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు గాంధీ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పలుచోట్ల గాంధీ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. - సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ దశరథ్ నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా తదితరులు



కడ్తాల్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం: శేరిగూడలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు



మైసిగండిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, తదితరులు



ఇబ్రహీంపట్నం: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు



అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేటలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీసీసీ ప్రచార కార్యదర్శి రాంరెడ్డి తదితరులు



తుర్కయంజాల్ : కమ్మగూడలో మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య తదితరులు



తలకొండపల్లిలో..



యాచారం: గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు



ఆమనగల్లు: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు



ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో..



మంచాల: ఆరుట్లలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

ప్రభుత్వ ఆస్పత్రి, కళాశాల నిర్మిస్తాం

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలను ఆదివారం పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కడ్తాల్ పట్టణ బంద్ విజయవంతమైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి వ్యాపార , వాణిజ్య సముదాయాలను మూసివేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా రిలే దీక్షలను నిర్వహిస్తుంటే, మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులచే దీక్షలను భగ్నం చేయించడం, అక్రమంగా అరెస్ట్ చేసి, భయభ్రాంతులకు గురిచేయడం దారుణమని మండిపడ్డారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ప్రజా సమస్యలపై ఎంత వరకైనా పోరాడుతామని, భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, బాల్‌రాజ్, యాదయ్యగౌడ్, మల్లేశ్‌గౌడ్, సర్పంచ్‌లు రాము, శంకర్, నరేందర్, హీరాసింగ్, షాబుద్దీన్, రాజేశ్, భానుకిరణ్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోల్కంపల్లి సర్పంచ్ అండాలు, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్‌లు పేర్కొన్నారు. బహుజన యువగళం ఫౌండర్ చైర్మన్ చెరుకూరి రాజు ఆధ్వర్యంలో కార్డియో టెక్నీషియన్ బహుజన యువగళం అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్ సహకారంతో సోమవారం

275 మందికి గుండె పరీక్షలు

పోల్కంపల్లి గ్రామంలో ఉచిత గుండె పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 275 మందికి గుండె పరీక్షలు చేసి మందులు అందజేశారు. ముఖ్యఅతిథులుగా విచ్చేసిన సర్పంచ్ అండాలు, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్‌లు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కడ చూసినా బీపీ, షుగర్ లాంటి వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే ఆనారోగ్యాల బారిన పడి మరణిస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోజు నడక, వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ప్రణీత్, రాజేష్, భరత్‌రాజ్, అనిల్ , వర్త్య రాజేష్ ,చిరంజీవి చెరుకూరి, సుభాష్, మధు, ప్రవీణ్, శ్రీకాంత్ ,లోకేష్, బంటిలతో పాటు యశోద ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

కసిరెడ్డిని విమర్శిస్తే సహించం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ, తదితరులు

వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి

తలకొండపల్లి: అభివృద్ధి, సంక్షేమమానికి పాటుపడే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డిని బీఆర్ఎస్ నేతలు విమర్శించడం తగదని వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి హితవు పలికారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.. కల్వకుర్తిలో జరిగిన మంత్రి హరీశ్‌రావు సమావేశంలో కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ నారాయణ్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. 10 ఏళ్లు బీఆర్ఎస్ బలోపేతానికి ఎమ్మెల్సీ ఎంతో కష్ట పడ్డారని చెప్పారు. అచ్చంపేట, మునుగోడు, సరూర్‌నగర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కసిరెడ్డి తన సొంత డబ్బులు ఖర్చు పెట్టారని తెలిపారు. రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని చెప్పి అధిష్టానం మోసం చేసిందని విమర్శించారు. కెఎల్ఐ ద్వారా కల్వకుర్తికి సాగునీరు తెచ్చి, రైతులకు మేలు చేసిన ఘనత ఎమ్మెల్సీదేనని అన్నారు. కసిరెడ్డిపై నోటికొచ్చినట్లు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, రేణురెడ్డి, కృష్ణ, యాదయ్యగౌడ్, నర్సింహాగౌడ్, శంకర్‌నాయక్, పాపిరెడ్డి, మైసయ్య, రమేష్, రఘురాములు, శ్రీని వాసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సదస్సులతో మేధాశక్తి

ప్రిన్సిపాల్ పీవీ కృష్ణమూర్తి

అబ్దుల్లాపూర్‌మెట్ : విద్యార్థుల మేధాశక్తిని వెలికితీసేందుకు సాంకేతిక సదస్సులు దోహదపడతాయని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్‌లోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ కృష్ణమూర్తి అన్నారు. కళాశాలలో కేంద్ర ప్రభుత్వం, పలు రాష్ట్రాలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థుల సమన్వయంతో గత ఐదు రోజులుగా స్మార్ట్ ఇండియా హ్యాక్తాన్-2023 పేరుతో నిర్వహించిన వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ.. 'పైథాన్‌తో డాటా సైన్స్' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు నూతన సాంకేతికతను జోడించి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు విద్యార్థులకు దోహదపడతాయన్నారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు నిత్యం ఏర్పాటుకు సహకరిస్తున్న కళాశాల చైర్మన్ సీ. గంగిరెడ్డి, ఈడీ అభిషేక్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శంగా ఇబ్రహీంపట్నం అభివృద్ధి

- ప్రపంచస్థాయి కంపెనీలన్నీ నియోజకవర్గంలోనే ఏర్పాటు
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం: రాష్ట్రంలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచస్థాయి కంపెనీలన్నీ ఇక్కడే ఏర్పాటవుతున్నాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యాచారం, గాండ్లగూడెం, మొగుళ్లవంపు, తక్కళ్లపల్లి, కేసీతండా, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో సోమవారం రూ. 4.72 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏళ్ల కాలంలో ఇబ్రహీంపట్నంలో రూ. 2,500 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఫార్మాసిటీతో నియోజకవర్గం ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందుతుందన్నారు. పేదరికం, నిరుద్యోగ సమస్య లేకుండా చేయడం కోసం సేవకుడిగా పని చేస్తున్నట్లు తెలిపారు. తక్కళ్లపల్లి గ్రామాభివృద్ధికి లక్షల నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.



బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

స్టోన్ క్రషర్, క్వారీలను రానియ్యం..

మండలంలోని ఏ గ్రామంలో కూడా కొత్తగా స్టోన్ క్రషర్లు, క్వారీలు రానిచ్చేది లేదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మొండిగౌరెల్లిలో ఓ వ్యాపారి మళ్లీ స్టోన్ క్రషర్, క్వారీ ఏర్పాటుకు యత్నిస్తుండడంతో గ్రామ రైతులు ఎమ్మెల్యేను కలిసి విషయం వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఐ సైదయ్యను పిలిచి మండలంలోని ఏ గ్రామంలో కూడా స్టోన్ క్రషర్, క్వారీలకు అనుమతులు, వ్యాపారులకు సహకరించొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుకన్య, వైస్ ఎంపీపీ శ్రీనువాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో బదిలీలు సహజం

సర్పంచ్ వెంకట్రాంరెడ్డి



శంకర్‌ను సన్మానిస్తున్న సర్పంచ్, తదితరులు

తలకొండపల్లి: విధి నిర్వహణలో బదిలీలు సహజమని సర్పంచ్ వెంకట్రాంరెడ్డి అన్నారు. ప్రజల కోసం మనం చేసిన పనులే గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన శంకర్ బదిలీపై మహేశ్వరం మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం హెచ్‌ఎం శంకర్‌కు వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు. సర్పంచ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం హెచ్‌ఎం శంకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి అలివేలు, యాదయ్యగౌడ్, కృష్ణ, నర్సింహ, వెంకటేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన సిద్దిగారి లక్ష్మమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు ఆచారి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో స్థానిక బీజేపీ నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

ఘణనాథుడికి ప్రత్యేక పూజలు



మంచాల: లోయపల్లిలో వినాయకుడికి పూజలు చేస్తున్న బంటి యూత్ సభ్యులు

కల్వకుర్తిలో కాషాయజెండా ఎగురవేస్తాం

బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ కుమార్

తలకొండపల్లి: తెలంగాణ ప్రజలు మార్పును కోరుకొంటున్నారని బీజేపీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ బక్కికుమార్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. కల్వకుర్తిలో కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని చంద్రధనలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పాలమూరు ప్రజాగర్జన సభలో రాష్ట్రాభివృద్ధికి పలు హామీలిచ్చారని వివరించారు. రూ. 900 కోట్లతో గిరిజనులకు ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. అలాగే, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని ప్రధాని ప్రకటించడం రాష్ట్ర ప్రజలకు ఎంతో లాభదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. రాష్ట్రంలో పెక్కుమీరిన



సర్పంచ్ కుమార్

అవినీతి పేరుకుపోయిందన్నారు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో యాదగిరి, జస్వంత్, రాజు, రామచంద్రయ్య, అంజి, నరేష్, యాదయ్య పాల్గొన్నారు.

మండలం ఇచ్చేవరకూ పోరాటం ఆగదు



గట్టుఇప్పలపల్లిలో దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లిని మండల కేంద్రంగా గుర్తించే వరకూ పోరాటం ఆపేది లేదని జేఏసీ నాయకులు రేణురెడ్డి అన్నారు. ఈ మేరకు గ్రామంలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 92వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రేణురెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అభీష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రజల అవసరాలు, ఆవశ్యకత నేపథ్యంలో గట్టుఇప్పలపల్లిని వెంటనే మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డేవిడ్, దామోదర్, రేణురెడ్డి, అశోక్‌గౌడ్, అంజయ్య, ముత్యాలు, రాజు, మహేశ్, కిరణ్, ప్రవీణ్, నరసింహ, మల్లేశ్, రమేశ్, శంకర్, చిన్నయ్య, రాజశేఖర్, యువకులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎల్ఎన్‌రెడ్డి

కడ్తాల్: గ్రామాలాభివృద్ధి ప్రజలందరి సమష్టి కృషితోనే సాధ్యమవుతోందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా చేపట్టిన పనులను, లబ్ధిదారుల వివరాలను, జీపీ ద్వారా చేపట్టిన పనులు, వివిధ పథకాలను గ్రామ ప్రజలకు వివరించారు, గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీ



మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎల్ఎన్ రెడ్డి

ర్‌బాబా, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, వార్డు సభ్యులు, నాయకులు ఉన్నారు.